విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 181 | volume: 1, Issue:181 | గురువారం 29 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## భారత నౌకాదళంలో క్యారియర్
### విమాన శిక్షణకు కీలక మార్పు



**న్యూఢిల్లీ:** భారత నౌకాదళంలో క్యారియర్ ఆధారిత విమాన శిక్షణ వ్యవస్థలో ఉన్న కీలక లోటును పూడ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నౌకాదళ అవసరాల కోసం ఎన్-ఎల్‌సిఏ మార్క్ వన్ ద్విసీటర్ శిక్షణ విమానాలను కొనుగోలు చేయాలనే ప్రతిపాదన ముందుకు వచ్చింది. మొత్తం పన్నెండు నుంచి పద్దెనిమిది శిక్షణ విమానాల కొనుగోలుకు రక్షణ శాఖ నుంచి ఈ ఏడాది చివర్లో అనుమతి లభించే అవకాశం ఉందని అధికార వర్గాలు వెల్లడించాయి.ప్రస్తుతం భారత నౌకాదళానికి క్యారియర్‌పై ప్రయోగించగల ప్రత్యేక శిక్షణ విమానాలు లేవు. దీంతో కొత్తగా శిక్షణ పూర్తిచేసిన పైలట్లు నేరుగా యుద్ధ విమానాలపైకి వెళ్లాల్సి వస్తోంది. ఇది నౌకాదళ విమానయానంలో ప్రమాదకరమని, శిక్షణ పరంగా సరైన విధానం కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికే ఉన్న ద్విసీటర్ యుద్ధ విమానాల సంఖ్య ప్రమాదాలు, సేవా విరమణల కారణంగా తగ్గిపోయింది. భవిష్యత్తులో చేరనున్న రఫేల్ ఎం యుద్ధ విమానాలకు శిక్షణ వెర్షన్లు భూభాగానికి మాత్రమే పరిమితం కావడం వల్ల క్యారియర్‌పై ప్రయోగాలు చేయలేని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో ఎన్-ఎల్‌సిఏ మార్క్ వన్ శిక్షణ విమానం కీలక లోటును భర్తీ చేయనుంది.ఈ శిక్షణ విమానంలో బలపరిచిన ల్యాండింగ్ గేర్, అరెస్టర్ హుక్, క్యారియర్‌కు అనుగుణమైన ప్రత్యేక మార్పులు ఉంటాయి. నిజమైన విమాన వాహక నౌకపై ల్యాండింగ్, టేక్ ఆఫ్ సాధనకు అనువుగా దీన్ని రూపొందించారు. దీని ద్వారా పైలట్లు యుద్ధ విమానాల్లోకి వెళ్లే ముందు క్యారియర్ అనుభవం పొందగలుగుతారు.ఈ నిర్ణయం కేవలం శిక్షణ విమానాల ప్రవేశమే కాకుండా, భారత నౌకాదళ క్యారియర్ విమానయాన శిక్షణ వ్యవస్థను బలోపేతం చేసే దీర్ఘకాలిక పరిష్కారంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. భద్రత, ఆత్మవిశ్వాసం, ఆపరేషనల్ సిద్ధతను పెంచే కీలక అడుగుగా ఇది మారనుంది.

## థాయ్ నేవీతో భారత నేవీ స్నేహబంధం బలోపేతం



**పుకెట్:** థాయ్‌లాండ్‌లోని పుకెట్‌లో భారత నౌకాదళానికి చెందిన ఫస్ట్ ట్రైనింగ్ స్క్వాడ్రన్ సీనియర్ అధికారి, రాయల్ థాయ్ నేవీకి చెందిన థర్డ్ నావల్ ఏరియా కమాండ్ కమాండర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శిక్షణా విధానాలు, ఆపరేషనల్ అనుభవాలు, సముద్ర భద్రతలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా అభిప్రాయాల మార్పిడి జరిగింది.భారత□థాయ్ నౌకాదళాల మధ్య కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాలను మరింత పటిష్టం చేసే దిశగా పలు సూచనలు వచ్చాయి. సముద్ర ప్రాంతాల్లో సంయుక్త ఆపరేషన్లు, శిక్షణ కార్యక్రమాల ద్వారా రెండు దేశాల నౌకాదళాల సామర్థ్యాలను పెంపొందించుకోవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ పర్యటనలో భాగంగా పాసెక్స్ నిర్వహణకు సంబంధించిన ప్రణాళిక సమావేశం కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో ఆపరేషనల్ అంశాలు, శిక్షణా సమన్వయం, భద్రతా ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. రెండు నౌకాదళాల సిబ్బంది పరస్పర అవగాహన పెంచుకునేలా కార్యాచరణ రూపొందించారు.సాంకేతిక, ఆపరేషనల్ చర్చలతో పాటు క్రీడలు కూడా ఈ పర్యటనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారత, థాయ్ నౌకాదళాల జట్ల మధ్య స్నేహపూర్వక ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహించగా, సీనియర్ అధికారులు కూడా మైదానంలో పాల్గొని ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమాలు రెండు దేశాల నౌకాదళాల మధ్య స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేశాయని అధికారులు తెలిపారు.

## పదేళ్ల ఎన్డీఏ పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి




**న్యూఢిల్లీ:** గడిచిన పదేళ్ల ఎన్డీఏ పాలనలో దేశంలో సుమారు 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. బుధవారం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా కోట్ల మందికి నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని రాష్ట్రపతి పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంలో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామని, వ్యవసాయ మౌలిక సదుపాయాలను గణనీయంగా బలోపేతం చేస్తున్నామని చెప్పారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టాన్ని అమలు చేస్తున్నామని, వెనుకబడిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ తొలి లక్ష్యమని స్పష్టం చేశారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన దిశగా కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దేశం సంస్కరణల మార్గంలో వేగంగా ముందుకెళ్తోందని రాష్ట్రపతి తెలిపారు. పీఎల్ఐ పథకం ద్వారా పారిశ్రామికోత్పత్తికి ఊతమిచ్చామని, ముఖ్యంగా ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల రంగంలో గణనీయమైన పురోగతి సాధించామని చెప్పారు. సముద్ర వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. గత ఏడాది నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత సైన్యం తన శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిందని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. భారత్‌పై దాడి చేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం మొత్తం చూశిందని వ్యాఖ్యానించారు. ఈ ఆపరేషన్ అనంతరం రక్షణ రంగంలో భారత్ డిఫెన్స్ ఎగుమతులు రికార్డు స్థాయిలో పెరిగినట్లు వెల్లడించారు. దేశ భద్రతతో పాటు ఆర్థిక బలాన్ని కూడా సమాంతరంగా పెంచే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్రపతి స్పష్టం చేశారు.

## అజిత్ పవార్ మృతిపై తెలుగు రాష్ట్రాల సీఎంల విచారం..




**ముంబై:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఈరోజు ఉదయం జరిగిన విమాన ప్రమాదంలో మృతి చెందడం పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. ఏపీ సీఎం చంద్రబాబు అజిత్ పవార్ మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "ఈ ఉదయం విమాన ప్రమాదంలో అజిత్ పవార్ అకాల మరణం వార్త విని తీవ్రంగా కలత చెందాను. ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, అనుచరులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి" అని చంద్రబాబు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కూడా, అజిత్ పవార్ ఆకస్మిక మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పవార్ మరణం ప్రజా జీవితానికి తీరని లోటని ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు, మహారాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ సీఎం వైఎస్ జగన్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా తమ సంతాపాన్ని ప్రకటించారు. ఎన్డీయే భాగస్వామ్య పక్ష నేత అయిన పవార్ ప్రజాసేవ చిరస్మరణీయమని పవన్ కొనియాడారు. క్షేత్రస్థాయిలో బలమైన సంబంధాలున్న అనుభవజ్ఞుడైన నేతను కోల్పోయామని, మహారాష్ట్ర రాజకీయాలకు ఇది తీరని లోటని కేటీఆర్ అన్నారు.

## చండీగఢ్‌లో స్కూళ్లకు బాంబు బెదిరింపులుడ విద్యార్థుల్లో భయాందోళనలు




**చండీగఢ్:** చండీగఢ్‌లోని పలు ప్రైవేటు స్కూళ్లకు బాంబు బెదిరింపు మెయిల్స్ రావడంతో నగరంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సుమారు అయిదు ప్రైవేటు స్కూళ్లతో పాటు కొన్ని ప్రభుత్వ స్కూళ్లకూ ఈ బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన ఏర్పడింది. అందిన వివరాల ప్రకారం, సెయింట్ కబీర్, వివేక్ హై, భవన్ విద్యాలయ, సేక్రెడ్ హార్ట్, చిత్కారా స్కూళ్లకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు భావిస్తున్నారు. బెదిరింపులు అందగానే స్కూల్ యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు అన్ని స్కూళ్లను ఖాళీ చేయించి విద్యార్థులను సురక్షితంగా బయటకు పంపించారు. అనంతరం విద్యార్థులను వారి ఇళ్లకు పంపించారు. ఈ ఘటన నేపథ్యంలో చండీగఢ్‌లో ఎమర్జెన్సీ సైరన్లు మోగించారు. నగరంలోని అనుమానాస్పద ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. బాంబు బెదిరింపులపై పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించేందుకు అన్ని సంబంధిత ప్రాంతాలకు బాంబు స్క్వాడ్లను తరలించారు. స్కూళ్ల ప్రాంగణాలు, పరిసర ప్రాంతాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో చండీగఢ్ పరిపాలనా శాఖ అడ్వైజరీ జారీ చేసింది. ప్రజలు, స్కూల్ యాజమాన్యాలు ఆందోళనకు గురికావద్దని, ప్రశాంతంగా ఉండాలని కోరింది. భద్రతా చర్యలు పూర్తిస్థాయిలో అమలులో ఉన్నాయని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని అధికారులు తెలిపారు. బాంబు బెదిరింపుల వెనుక ఉన్నవారిని గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## మేడిపల్లిలో ఘోర రోడ్డు ప్రమాదం



**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అతివేగంతో ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి మెట్రో పిల్లర్‌ను బలంగా ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం, వనపర్తి జిల్లాకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు ఒకే కారులో ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక విచారణలో అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. యువత అతివేగం వల్ల ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో రోడ్డు భద్రతపై మరింత అప్రమత్తత అవసరమని పోలీసులు సూచించారు.

# గణతంత్ర దినోత్సవాన్ని తుంగలో తొక్కిన బీఆర్ఎస్

**-రాజ్యాంగ విలువలపై దాడిహా కేటీఆర్ క్షమాపణ చెప్పాల్సిందే!**

**శేరిలింగంపల్లి జనవరి 28,(మన వార్త ప్రతినిధి)**దేశానికి గర్వకారణమైన జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున, తెలంగాణ భవన్ వేదికగా కాంగ్రెస్ నాయకత్వాన్ని అవమానించే రీతిలో సాంస్కృతిక




కార్యక్రమం నిర్వహించడం ద్వారా బీఆర్ఎస్ పార్టీ తన రాజ్యాంగ వ్యతిరేక, ప్రజాస్వామ్య విరోధి అసలు ముఖాన్ని బట్టబయలు చేసింది అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కాట్ల చంద్రశేఖర్ రెడ్డి, తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.జాతీయ పండుగ రోజున కూడా రాజకీయ కక్షతో, ద్వేషంతో ప్రదర్శనలు చేయడం దేశ గౌరవాన్ని కాలరాస్తేనే కాదు, కోట్లాది ప్రజల మనోభావాలను అవమానించిన చర్య అని ఆయన మండిపడ్డారు.ఈ దుర్మార్గ చర్యను నిరసిస్తూ, చందానగర్ బస్‌స్టాప్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, దిష్టిబొమ్మను దహనం చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఉగ్ర నిరసనకు దిగాయి.ఇది కేవలం నిరసన మాత్రమే కాదు రాజ్యాంగాన్ని అవమానించిన వారికి ఇచ్చిన హెచ్చరిక అని కాట్ల చంద్రశేఖర్ రెడ్డి, స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ,లను అవమానించే ఉద్దేశంతో ప్రదర్శన నిర్వహించడం ద్వారా బీఆర్ఎస్ పార్టీ తన రాజకీయ దివాళాకోరుతనాన్ని మరోసారి నిరూపించుకుందని విమర్శించారు.సాంస్కృతిక వేదికలు దేశభక్తికి, ఐక్యతకు ప్రతీకలై ఉండాలి తప్ప, వ్యక్తిగత ద్వేషాలకు, రాజకీయ పగలకు అడ్డాగా మారితే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు అని హెచ్చరించారు.ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ కేటీఆర్ తక్షణమే కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి.అలా చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు, నిరసనలు మరింత తీవ్రతరం చేస్తామని కాట్ల చంద్రశేఖర్ రెడ్డి, స్పష్టం చేశారు.గణతంత్రాన్ని అవమానించిన బీఆర్ఎస్‌కు ప్రజాస్వామ్య బుద్ధి చెప్పేది కాంగ్రెస్ పార్టీనే.ఇది ఆరంభం మాత్రమే అవసరమైతే పోరాటం మరింత ఉధృతమవుతుంది! అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మహిపాల్ యాదవ్, శ్రీహరి, రాజన్, ఉరిట వెంకట్ రావు, కిషోర్ ముదిరాజ్, అలీ, జంగీర్, అజ్జిముద్దీన్, అయాజ్ ఖాన్, హరి, సూర్య రాథోడ్, కవిరాజ్, సాంబశివ రావు, రవి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాకీర్, డివిజన్ యూత్ అధ్యక్షుడు మధు, నితిన్, నర్సింగ్, శివ, శివ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకురాలు పార్వతి, శాంత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు..

# మధిర మున్సిపాలిటీలో అత్యధిక స్థానాలు గెలుస్తాం



**-భట్టి విక్రమార్క మల్లు....**

**మధిర, జనవరి28( మన వార్త):**మధిర నియోజకవర్గ కేంద్రంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రెస్ మీట్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోనూ అత్యధిక స్థానాలు గెలుస్తాం రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకుపోతామని ఎమ్మెల్యేలు అందరూ మున్సిపల్ ఎన్నికలను సీరియస్ గా తీసుకొని పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలి అన్నారు నగరాలలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేసాం అని దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుంది అని మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుల అంశం పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ నిర్ణయం తీసుకుంటారు అని మా క్యాబినెట్ అంతా ఉమ్మడి కుటుంబంలో పనిచేస్తుంది. రాష్ట్ర భవిష్యత్తు మా అందరి లక్ష్యం,ప్యూర్, క్యూర్, రేర్ సమగ్ర విధానంతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం 2017 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి దేశంలో లేనందున మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొన్ని సూచనలు చేశారు. మంత్రులు వారి సమస్యలు తెలియజేశారు, ఆ విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని ప్రజాభవన్లో మంత్రుల భేటీపై కొందరు పిచ్చి భ్రమల్లో ఉండి పిచ్చి రాతలు రాస్తున్నారు అని వాపోయారు.

# చెడు అలువాట్లకు బానిస కావద్దు: ఆర్మీ రాజేశ్వర్



**నిజామాబాద్ జిల్లా సిరికొండ (మనవార్త) జనవరి 28** సిరికొండ మండల ప్రాంతంలో ఉన్నటువంటి యువకులకు హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన ఆర్మీ రాజేశ్వర్ నేత్రత్వంలో యువకులకు ఆర్మీ శిక్షణ తరగతులు మరియు ఆర్మీలో ఉన్నటువంటి అనుభవాలను మరియు యువకులు చెడు పదార్థాలకు చెడు అలవాట్లకు వెళ్లకుండా ఈ సిరికొండ మండలంలో ఒక కార్యక్రమం నిర్మించడానికి సిద్ధం అవుతున్నారు.అందుకు భాగంగా గాడ్కోల్ గ్రామ సర్పంచ్. లత శంకర్ కలవడం జరిగింది అందుకు వార్డ్ మెంబర్లు హేమంత్ సావిత్రి లక్ష్మి గంగాధర్ రంగారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ను పరామర్శించిన మాజీ నాప్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 28** :ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎలగందుల నరసింహులును మాజీ నాప్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, పరామర్శించారు,సర్పంచ్ ఎలగందుల నరసింహులు, మాతృమూర్తి నరసవ్వ, అనారోగ్యంతో సంవత్సర కాలంగా బాధపడుతూ మంగళవారం కన్నుమూశారు, ఈ విషయం తెలుసుకున్న నాస్కబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీంద్రరావు, ఇంటికి వెళ్లి సర్పంచ్ ఎలగందుల నరసింహులును పరామర్శించారు, ఆయన వెంట సెస్ డైరెక్టర్ వరుస కృష్ణా హారి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, గంభీరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాప గారి వెంకట స్వామి గౌడ్, పట్టణ మాజీ అధ్యక్షులు గందాడపు రాజు లున్నారు, పరమార్శ ఈ సందర్భంగా సర్పంచ్ ఎలగందుల నరసింహులను అతని తండ్రి పోచయ్య లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి, ప్రముఖ వ్యాపారి బచ్చు ఆంజనేయులు గుప్తా, దరువు కళాకారుడు పర్శరాములు బుధవారం పరామర్శించారు

# రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పెళ్లి రోజు వేడుక



**రాచర్ల గొల్లపల్లి,మన వార్త ప్రతినిధి జనవరి 28:**రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పెళ్లి రోజు సందర్భంగా సీనియర్ నాయకులు గోగూరి శ్రీనివాస్ రెడ్డి, మరియు గుర్రాల రాజు రెడ్డి, ముచ్చ రాజు రెడ్డి,వంగ శ్రీకాంత్, సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ జిల్లా చైర్మన్ మహమ్మదు లాల బాయ్, పాశం అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ గారి, పెళ్లి రోజు సందర్భంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛమిచ్చి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి






**బెజ్జంకి,జనవరి 28(మన వార్త ప్రతినిధి )**మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఇంచార్జి నమిండ్ల శ్రీనివాస్, పార్టీ ప్రధాన కార్యదర్శి పాషా అన్నారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉపాధి హామీ పథకం పేరు మార్పు, నిధుల కొరత విధించిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసిస్తూ ఉపాధి కార్మికులతో కలిసి బుధవారం టిపిసిసి ఎస్సి సెల్ చైర్ పర్సన్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఇంచార్జ్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భాషా ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం మహాత్మా గాంధీ తీరును తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైన నిర్ణయం కాదని, మహాత్మా గాంధీ మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన గొప్ప మహానీయుడని, ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు లేకుండా చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించుతూ,ఈ యొక్క ఉపాధి హామీ పథకంలో పని కోరుకునే వారికి చట్టబద్ధమైన హక్కును కల్పిందని,గుర్తుచేస్తూ దేశవ్యాప్తంగా వంద రోజులు ఉపాధి హామీ కూలీలకు భరోసా కల్పిస్తూ,అత్యంత గుర్తింపు పొందిన సంక్షేమ చట్టం మహాత్మా గాంధీ పేరు విలువలను తొలగించేందుకు చేసిన రాజకీయ కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందని,కాంగ్రెస్ పార్టీ పక్షాన కేంద్రం వెంటనే మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని ఎప్పటి లాగానే పునరుద్ధరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి క్రిష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బెజ్జంకి మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు గూ డెల్లి శ్రీకాంత్, రావుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేదలకు ఒక జీవనాధారం....



**చిన్న శంకరంపేట జనవరి 28 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం కొరివి పల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడాని ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ నిరసన కార్యక్రమానికి పిసిసి వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్ హాజరయ్యారు వారికి ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ శాలువాలతో సన్మానం చేసి ఘన స్వాగతం పలికారు అనంతరం కొరివి పల్లి గ్రామంలోని దుర్గామాత ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పూజారి వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం పట్ల రైతుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు, ఉపాధి హామీ కూలలతో మాట్లాడి వారితో సహపంక్తి భోజనం చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పిసిసి వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ గౌడ్,మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ లో మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం అనంతపురం జిల్లాలో సోనియా గాంధీ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఉపాధి హామీ పథకం పేదలకు ఒక జీవనాధారం అని అలాంటి ఉపాధి హామీ పథకాన్ని తొలగించే విధంగా బిజెపి ప్రభుత్వం చేయడం సిగ్గుచేటని పేదల కడుపు కొట్టే పథకాలను తీసుకువచ్చి పేదలకు ఇబ్బంది కలిగిస్తే చూస్తూ ఊరుకునేది లేదని వారు అన్నారు, విభీ జీ, రామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్నటువంటి ఈ పథకం ఆదాని అంబానీలకు దోచిపెట్టడం కోసమేనని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ పేదలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు, గ్రామ స్వరాజ్యమే తన లక్ష్యమని గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటదని గ్రామాలలో పేద ప్రజలు మూడు పూటలా తిండి తినాలంటే వారికి ఏదో ఒక ఉపాధి కలిపించాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో ఉపాధి హామీ పథకాన్ని తేవడం జరిగిందని ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజలు ఎలా ఉన్నా సరే ఆదాని అంబానీ బంగారు మెతుకులు తినాలని ఉద్దేశంతో పథకాన్ని రద్దు చేసి విధంగా చట్టాలు తేవడం జరుగుతుందని తెలిపారు, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని పేద ప్రజల బతుకులు బాగుపడే విధంగా చూడాలని వారు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు,జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు గోపాల్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాసరెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మోహన్ నాయక్, చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగల్ రావు, సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు సాయి కుమార్ గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి పోతరాజు రమణ, యాదవరావు శ్రీనివాస్ రెడ్డి, పోతరాజు జనార్ధన్, సుధాకర్, మనోజ్ కుమార్, బిక్షపతి, దుబ్బాక నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, రాజాసింగ్, తదితరులు పాల్గొన్నారు,

# అల్వాల్ సర్కిల్‌లో అధికారుల బాధ్యతల స్వీకరణకు ఘన సత్కారం



**-కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 28 మన వార్త :**అల్వాల్ సర్కిల్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇంజినీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు మరియు ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్ డబ్ల్యూ ఎం ) విభాగం డిప్యూటీ ఇంజనీర్ సత్యనారాయణ ని డివిజన్ 133 కార్పొరేటర్ రాజ్ జెతేందర్ నాథ్ ఘనంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అల్వాల్ సర్కిల్ పరిధిలోని డివిజన్ 133లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో చర్చించి, ప్రజలకు మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడేలా పూర్తి సహకారం అందించాలని కార్పొరేటర్ కోరారు. డివిజన్ అభివృద్ధికి ఇంజినీరింగ్ మరియు స్వచ్ఛత విభాగాల సమన్వయం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులను సత్కరించడం ద్వారా పరస్పర సత్సంబంధాలు, సహకారంతో కూడిన మంచి ఆరంభానికి నాంది పలికారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ప్రాశాంతి డీఈఈ,రవళి ఏఈ, ప్రభాకర్ ఎస్ఎస్, అఫ్రోజ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, మహేందర్‌తో పాటు శ్రీశైలం యాదవ్, చౌదరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈఈ వెంకటేశ్వర్లు మరియు డిఈ సత్యనారాయణ మాట్లాడుతూ, డివిజన్ 133 అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న బోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మిక తనిఖీ..



**సిద్దిపేట జిల్లా, జనవరి 28, మన వార్త ప్రతినిధి**దుబ్బాకమండలందుంపలపల్లి గ్రామంలో గల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలోమధ్యాహ్న బోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె.హైమావతి,ఆకస్మికంగాతనికి చేశారు. ఆహార పదార్థాలు అన్నం, గుడ్డు, పాలకూర పప్పు,సాంబారుపరిశీలించారు.కూరనాణ్యతమెరుగుపరచాలనివిద్యార్థులకురుచికరంగా వండాలని వంటసిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల హాజరుప్రకారంవంటసరుకులు కొలత ప్రకారం వంట చేసేలా మానిటర్ చెయ్యాలని టీచర్లను ఆదేశించారు. విద్యార్థులకు కడుపు నిండా తినేలా సరిపడినంత అన్నం కూరలుపెట్టాలనిమీఇష్టానుసారం పెడితే సహించేది లేదని వంట సిబ్బందిని హెచ్చరించారు. విద్యార్థులకు మరల అన్నం, కూరలను కూర్చున్న వద్దకు వెళ్లి వడ్డించాలి వంట సిబ్బందిని ఆదేశించారు. భోజనం చేస్తున్నపుడు విద్యార్థులు లేవకూడదని తెలిపారు. విద్యార్థుల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. భోజనం ఎలా ఉంది రోజు ఎలా పెడుతున్నారని అడగగా బాగానే ఉందని విద్యార్థులు కలెక్టర్ కి తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఒక్క మెతుకు కింద పడకుండా శుభ్రంగా నెమ్మదిగాతినాలనివిద్యార్థులకు సూచించారు. డైనింగ్ హాల్, పాఠశాల పరిసరాలు చెత్త లేకుండా శుభ్రంగా ఉంచాలని స్కావెంజర్ ను ఆదేశించారు. విద్యార్థులకు భోజనం చదువు విషయం లో రాజీ పడవద్దని ప్రిన్సిపల్ ఉపాధ్యాయులనుఆదేశించారు.అంతకుముందుప్రాంగణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న బోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆహార పదార్థాలను తనికి చేసిమంచిఆహారంఅందించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు.పిల్లలు చాలా ముద్దుగా ఉన్నారని బాగా తిని ఆడుకోవాలని సూచించారు.

## మోడల్ స్కూల్ అడ్మిషన్లకు ఆన్లైన్ దరఖాస్తులు ప్రారంభం




**శంకరపట్నం:జనవరి28(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్‌లో చదవాలనుకునే విద్యార్థినీ, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు శుభవార్త.రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి అడ్మిషన్ల కోసం ఆన్లైన్ దరఖాస్తులు ఈనెల 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కే.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.అదేవిధంగా 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం కూడా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు.ఈ అడ్మిషన్లకు సంబంధించిన ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ 16వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు.6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు,7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశ పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు జరుగుతాయని వెల్లడించారు.అడ్మిషన్ కోసం ఆసక్తి గల విద్యార్థులు www.tgms.telangana.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ అయి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు.ఈ అవకాశాన్ని శంకరపట్నం మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కే.ప్రభాకర్ కోరారు.

## చిన్నరాయుని చెరువు, కొత్త చెరువులో హైసింత్ తొలగింపును వేగవంతం చేయాలి

**-ఎస్ఈ శ్రీనివాస్‌ను కోరిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 28 మన వార్త :** అల్వాల్ సర్కిల్ లోని చిన్నరాయుని చెరువు మరియు కొత్త చెరువులో విస్తృతంగా పెరిగిన హైసింత్ (వాటర్ హైసింత్)ను తక్షణమే తొలగించాలని



డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు కార్యాలయంలో ఎస్ఈ, శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలుసుకుని చెరువుల పరిస్థితిని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రెండు చెరువుల్లో హైసింత్ అధికంగా పెరగడం వల్ల దోమల బెడద తీవ్రంగా పెరిగి,పరిసర కాలనీల ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల ప్రమాదంలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.హైసింత్ తొలగింపు పనుల్లో జాప్యం జరిగితే ప్రజారోగ్య పరిస్థితులు మరింత దిగజారే అవకాశం ఉందని హెచ్చరించిన ఆమె, యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి త్వరితగతిన చెరువులను శుభ్రం చేయాలని అధికారులను కోరారు.దీనిపై స్పందించిన ఎస్ఈ శ్రీనివాస్, సమస్య తీవ్రతను గుర్తించి హైసింత్ తొలగింపు పనులను వేగవంతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని, సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తిచేసేలా అధికారులకు ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు అని తెలిపారు.

## మచ్చ బొల్లారంలో కార్మికులకు అవగాహన కార్యక్రమం



**-లేబర్ ఇన్సూరెన్స్, ఈ-శ్రమ్ కార్డులు ప్రతి కార్మికుడికి ఉండాలి డా. నర్ల సురేష్.....**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, జనవరి 28 మన వార్త :**అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం ప్రాంతంలో సురేష్ సేవాసమితి ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డు మరియు ఈ-శ్రమ్ కార్డు ప్రతి కార్మికుడికి తప్పనిసరిగా ఉండాలని తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ పొందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ,ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టినా, సరైన అవగాహన లేకపోవడం వల్ల అర్హులైన ప్రజలు వాటి లబ్ధిని పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి కార్మికులను గుర్తించి, పథకాల ఉపయోగాలను వారికి వివరించడమే సురేష్ సేవాసమితి ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.ఈ-శ్రమ్ కార్డు, లేబర్ ఇన్సూరెన్స్ కార్డు ద్వారా కార్మికులకు ప్రమాద బీమా, ఆర్థిక భద్రతతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి లభిస్తుందని వివరించారు. ఈ నేపథ్యంలో జనవరి 30వ తేదీ (శుక్రవారం) మచ్చ బొల్లారం మార్కెట్‌లోని సూర్య టెంట్ హౌస్ సమీపంలో ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచితంగా దరఖాస్తుల నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అర్హులైన కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఢిల్లీ పరమేష్, రాజేష్, సంతోష్, మహేష్‌తో పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్....

**-క్షతగాత్రులను స్వయంగా అంబులెన్సులో ఎక్కించిన అదనపు ఎస్పీ....**

**రామాయంపేట జనవరి 28 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ శివారులోని అక్కన్నపేట ఫారెస్ట్ పార్క్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బస్వాపూర్



గ్రామం నుంచి పాతూర్ సంతకు వెళ్తున్న ఆటో అదుపు తప్పి ట్రాక్టర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఢీకొన్న వాహనం పూర్తిగా ధ్వంసమై, ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. అదే వాహనంలో ఉన్న మరికొందరు తీవ్రంగా గాయపడగా, ప్రమాదంతో రహదారిపై ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది.ఇదే సమయంలో రామాయంపేట వైపు వెళ్తున్న మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ప్రమాదాన్ని గమనించి వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను సహాయపడేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో, ఆయన తన గన్‌మన్ ప్రశాంత్, డ్రైవర్ గోవర్ధన్, మరియు కాట్రాయల్ సర్పంచ్ స్రవంతి రాజేందర్ సహాయంతో గాయపడిన వారిని స్వయంగా అంబులెన్సులో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడే ఉండి ట్రాఫిక్ నియంత్రణ చేపట్టి వాహనాల రాకపోకలను సజావుగా నిర్వహించారు.అదనపు ఎస్పీ చూపిన మానవత్వం, సేవాభావం అక్కడున్న ప్రజలను ఆకట్టుకుంది. విధి నిర్వహణకే పరిమితం కాకుండా, ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవడం పోలీస్ శాఖ సేవాతత్వానికి నిదర్శనంగా నిలిచింది.

## రైతుల పొలాల వద్ద విద్యుత్ వైరు దొంగతనం



**కొడిమ్యాల, జనవరి 28, మన వార్త.**కొడిమ్యాల మండలం కొండాపూర్-బొల్లెం చేరువు గ్రామం లో మూడు వ్యవసాయ బోరు మోటార్లకున్న వైర్లు చోరీకి గురయ్యాయి. గ్రామానికి చెందిన పసెడ్ల ధర్మపురి, గుండు ఆనంద్, ఐలవేణి ధరి,పొలం వద్ద బోరు మోటార్ల ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో విద్యుత్ వైర్లను మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు అపహరించారు. దాంతో బాధిత రైతులు ఆందోళన చెందారు. కాగా, రాత్రివేళ దొంగల భయంతో పొలానికి వెళ్లాలంటేనే భయమేస్తోందని తెలిపారుచేసారు.ఈ సందర్భంగా గ్రామస్తుడు కనకట్ల అనిల్ అనే రైతు మాట్లాడుతూ, కొండాపూర్-బొల్లెం చేరువు గ్రామం లో తక్షణమే సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీస్ వారిని కోరుతూ, తరుచు పెట్రోలింగ్ చేయాలని విన్నవించా డు.

## బూర్గంపాడు సీహెచ్సీలో కవలలకు జన్మనిచ్చిన గిరిజన మహిళ




**-అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తి తల్లి బిడ్డలు క్షేమం....**

**బూర్గంపాడు, మన వార్త:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్సీ)లో ఒక గిరిజన మహిళ మడకం జోగి ఇద్దరు కవలలకు జన్మనిచ్చింది. ముల్కలపల్లి మండలం, ఉటాచెరువు గ్రామానికి చెందిన మడకం జోగి భర్త/విజయ్ బుధవారం తెల్లవారుజామున పురిటి నొప్పులు తీవ్రం కావడంతో వెంటనే 108 అత్యవసరసేవ, అంబులెన్స్‌కు స్థానికులు సమాచారం అందించగా అంబులెన్స్ సిబ్బంది హుటాహుటినా గ్రామానికి చేరుకుని, జోగి గర్భిణిని బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితిని గమనించిన డ్యూటీ డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది సకాలంలో స్పందించి అత్యవసర వైద్య సేవలు అందించి సురక్షితంగా ప్రసవం అందించారు. వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపిన వివరాల ప్రకారం మడకం జోగి ఇద్దరు పండంటి బిడ్డలకి జన్మనిచ్చిందని తెలుపగా కుటుంబ సభ్యులు డాక్టర్ల బృందం పనితీరుకు, అంబులెన్స్ సిబ్బంది సమీస్ఫూర్తికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అత్యవసర సమయంలో సకాలంలో స్పందించిన ప్రతి ఒక్కరికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యవసర విభాగంలో అధునాతన పరికరాలను అందుబాటులో ఉంచినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరు పట్ల స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల కృషి పట్ల కుటుంబ సభ్యులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## మార్కెట్ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**కొడిమ్యాల , జనవరి 28 ,మన వార్త.**మల్యాల మండల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొందూరి రాజేష్ జన్మదిన వేడుకలు కొడిమ్యాల లో వారి నివాసం లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కొండాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కోలాపురం రమేష్ రాజేష్ కు శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సన్మానించారు. అనంతరం కొల్లాపురం రమేష్ మాట్లాడుతూ, ఉత్తమ నాయకత్వంతో మార్కెట్ అభివృద్ధికి, వ్యాపారుల శ్రేయస్సుకు చేస్తున్న కృషి అభినందనీయన్నారు.రాజేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని, మరిన్ని ఉన్నత పదవులు,విజయాలు, సాధించాలని, కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కొండాపూర్ కారోబార్ సంగేం సంతోష్, జర్నలిస్ట్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక ఎన్నికల ఇన్‌చార్జిగా గోలి రాజేశ్వరరావు నియామకం



**ఎల్కతుర్తి జనవరి 28 మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 17, 19 కౌన్సిలర్ వార్డులకు ఎన్నికల ఇన్‌చార్జిగా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఈ సందర్భంగా మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు హుస్నాబాద్ ఎమ్మెల్యే రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి గోలి రాజేశ్వరరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.

## ఆట స్థలం కోసం అధికారులును అడ్డుకున్న గ్రామస్తులు



**మధిర జనవరి28( మన వార్త):** మధిర మండలం,సిరిపురం గ్రామం, జూనియర్ కాలేజీ, ఉన్నత పాఠశాల కు ఉపయోగించి ఆటస్థలంలో కొత్తగా ఐటి కాలేజ్ నిర్మించబోయే స్థలం అధికారులు సర్వే చేస్తుండగా కళాశాల బిల్డింగును గ్రౌండ్ మధ్యలో నిర్మించొద్దంటూ , సిరిపురం క్రీడాకారులు మరియు గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రౌండ్ మధ్యలో బిల్డింగులు నిర్మించడం వల్ల విద్యార్థులకు ఆటలు ఆడుకోవడానికి, ఇబ్బందిగా ఉంటుందని క్రీడాకారులు వాపోయారు. గతంలో కూడా ఈ విషయమై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు వినతి పత్రం తో విజ్ఞాపన చేశామని,అలా నిర్మించడం వల్ల ఆట స్థలం లేకుండా గ్రౌండ్ నిరుపయోగంగా మారిపోతుందంటూ ఆందోళన చెందుతున్నారు. కానీ సర్వే కోసం వచ్చిన అధికారులుకు ఆటస్థలం లేకపోయినా పర్వాలేదు పట్టుబట్టి అదే స్థానంలో నిర్మించాలని అధికార పార్టీ నాయకుల ప్రయత్నం చేస్తున్నారు అధికార పార్టీ నాయకుల ప్రోత్బలంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి కేసులు పెట్టిస్తామని జైలుకు పంపిస్తామని అన్నారు. గ్రామ ప్రజలు మాత్రం బిల్డింగ్ నిర్మాణ స్థలం మార్చినంత మాత్రాన కాంట్రాక్టర్ కి గాని రాజకీయ నాయకులు గాని వచ్చే నష్టమేమీ లేదు అని వాపోయారు గ్రామంలో విద్యార్థులు యువకులు ఆడుకోవడానికి ఆటస్థలం ఉంటుంది. ఈ విషయాన్ని అధికార పార్టీ నాయకులకు అర్థమయ్యేలా చెప్పిన ఫలితంగా అధికార పార్టీకి ఎదురు చెప్పేంత అహంకారం మీకేంటి అని అధికార పార్టీ నాయకులు దౌర్జన్యం ప్రదర్శిస్తున్నారు మూడు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులకు స్థానిక విద్యార్థులు యువకులకు ఆట స్థలంగా ఉపయోగపడే విధంగా బిల్డింగులు ప్లానింగ్ చేయాలి తప్ప తమకు తోచినట్టు గుడ్డిగా వెళ్తామని వాదించటం ఏమిటని అధికారం ఉంటే ఏదైనా చేస్తారని సిరిపురం గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలగజేసుకొని మా గ్రామ యువకులకు జరుగుతున్న అన్యాయాన్ని ఆపివేయాలని బిల్డింగ్ నిర్మించే స్థలాన్ని మార్చాలని డిమాండ్ చేశారు.

## 2వ స్థానిక సంస్థల సాధారణ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున లైసెన్స్ తుపాకులు కలిగి ఉన్న వ్యక్తులు స్థానిక పోలీస్ స్టేషన్లో డిపాజిట్ చేయాలి..



**సిద్దిపేట జిల్లా, జనవరి 28, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రశ్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల సాధారణ (మున్సిపల్ ) ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున లైసెన్స్ తుపాకులు కలిగి ఉన్న వ్యక్తులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో జనవరి 31, రోజు లోపు డిపాజిట్ చేయాలి. ఎన్నికల కోడ్ పూర్తయిన తర్వాత తిరిగి నిబంధనల ప్రకారం తీసుకొని వెళ్లవచ్చును జనవరి 31, లోపు తుపాకులు డిపాజిట్ చేయని వారిపై రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ గురించి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను ప్రజలు, ప్రజా ప్రతినిధులు, తూచా తప్పకుండా పాటించాలని సూచించాడమైనదని, ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న మండలాల ( హుస్నాబాద్ , చేర్యాల, దుబ్బాక, గజ్వేల్ ) సరిహద్దులో నాలుగు చెక్పోస్టులు ఏర్పాటుచేయడం జరిగింది, 24*7 వాహనాలు తనిఖీనిర్వహించడంజరుగుతుందనితెలియజేయడమైనది.

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న చాయ్ హోటళ్లు



**- చాయ్ కొట్టులపై అధికారుల పర్యవేక్షణ లోపం...**

**-ప్రజల ఆరోగ్యానికి శాపం...**

**చందుర్తి, జనవరి 28, మన వార్త.**చందుర్తి మండలంలోని పలు గ్రామాలలో కెమికల్స్ తో చాయ్ దుకాణాలను నిర్వర్తిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వ్యక్తులు బెల్లం చాయ్ కి బానిసలుగా మారారు. అయితే బెల్లం చాయిలో కెమికల్ వాడి చాయి నిర్వాహకులు ప్రజలను ఆకర్షణకు గురి చేస్తున్నారని మండలానికి పలువురు మేధావులు ఆరోపణ వ్యక్తం చేస్తున్నారు. నిర్వాహకులకు లాభార్జన తప్ప ప్రజల ఆరోగ్యం ముఖ్యం కాదని మండలానికి చెందిన వారు ఆరోపిస్తున్నారు. ప్రజల కొరకు హోటల్స్ ను నడిపించేవారు ఇలాంటి ఆకర్షితమైన హోటల్స్ ను నడపరని ఇలాంటి వాటిపై అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రజల ఆరోగ్యానికి శాపంగా చాయ్ హోటల్స్ మారాయని చాయ్ రుచికరంగా రావడానికి కెమికల్స్ తప్పనిసరిగా వాడుతున్నారని స్వచ్ఛమైన చాయ్ కి రుచి ఉండదని మండలం లో ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలో ఏ దండనైనా మూడు పూలు ఆరు కాయలుగా మారాయని అది ప్రజల ఇబ్బంధులకు దారితీస్తుందని ప్రతి దానిపై అధికారుల పర్యవేక్షణ కరువైందని ఇకనైనా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తే బాగుంటుంది అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విత్తనాలపై రైతు అవగాహన సదస్సు



**మధిర జనవరి28( మన వార్త)**భారత వరి పరిశోధనా సంస్థ, హైదరాబాద్ మరియు ఎస్‌బీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న నేరుగా విత్తిన వరి (DSR) ప్రాజెక్టు కింద, రైతులకు అవగాహన కల్పించే గ్రామస్థాయి సమావేశం ఖమ్మం జిల్లా, మధిర మండలం, మడుపల్లి మరియు చిలుకూరు గ్రామంలో కేవీకే, వైరా సహకారంతో నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎస్‌బీఐ–డీఎస్‌ఆర్ ప్రాజెక్ట్‌కు చెందిన రీసెర్చ్ అసోసియేట్ డా. ఎస్. కవి రాజు నేరుగా విత్తిన వరి సాగులో భూమి తయారీ, విత్తన మోతాదు, కలుపు నియంత్రణ, పోషకాల నిర్వహణ, నీటి యాజమాన్యం, యాంత్రీకరణ ప్రాధాన్యత మరియు ఖర్చు తగ్గించే శాస్త్రీయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. డీఎస్‌ఆర్ విధానంతో సాగు వ్యయాలు తగ్గి, నీటి వినియోగం తగ్గడంతో పాటు, దిగుబడులు నిలకడగా ఉండి రైతుల నికర ఆదాయం పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మడుపల్లి మరియు చిలుకూరు గ్రామాలలో ఎక్కువగా వరిని ఎక్కువగా నాటు వేసే పద్ధతిలో సాగు చేస్తున్నారని దానివల్ల కూలీ కొరత సమస్యతో ఇబ్బంది పడుతున్నారని ఈ వెదజల్లే పద్ధతిలో వరిని సాగు చేసుకోవడం ద్వారా రైతులకు అధిక లాభాలు రావచ్చని చెప్పారు. సిద్ధార్థ (Project YP) కూడా పాల్గొని, ప్రాజెక్టు అమలు విధానం మరియు రైతులకు అందిస్తున్న క్షేత్రస్థాయి సాంకేతిక సహాయంపై వివరించారు. ఎస్‌బీఐ ఫౌండేషన్ జూ= ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న శిక్షణలు మరియు ఇన్‌పుట్ మద్దతుతో వరి సాగు మరింత సుస్థిరంగా మారుతుందని నిర్వాహకులు తెలిపారు

# జర్నలిస్ట్ లను సన్మానించిన సర్పంచ్



**చందుర్తి, జనవరి 28,మన వార్త.**చందుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ లో నూతనంగా గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఉమ్మడి ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి చిరు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఉమ్మడి ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని, అలాగే టి యు డబ్ల్యూ జే రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్ ను సర్పంచ్ పులి సత్యం, ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి లు శాలువా తో సన్మానించారు. అనంతరం సర్పంచ్ పులి సత్యం మాట్లాడుతూ, ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా లింగాల తిరుమల్ ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉన్నదని ఫోర్త్ పిల్లర్ గా చెప్పుకునే మీడియా ప్రతి సమస్యను కళ్లకు కట్టినట్టుగా ప్రజలకు మరియు ప్రభుత్వానికి ఒక వారధిగా చూపిస్తుందని అన్నారు. చందుర్తి గ్రామ అభివృద్ధిలో మీడియా సహాయ సహకారాలు అందించాలని ఏ సమస్య ఉన్న పరిష్కరించుకొని అభివృద్ధిలో ముందుకు వెళతామని అన్నారు. మీడియా మిత్రులు కూడా సమస్యలన్నీ మా పాలకవర్గానికి తెలియజేసినట్లయితే ప్రజల్లో ఉన్న సమస్యలను తప్పకుండా నెరవేర్చుతామని అన్నారు. అలాగే చందుర్తి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుమల్ మాట్లాడుతూ,చందుర్తి సర్పంచ్ , ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని సన్మానించడం నాకు ఆనందంగా ఉన్నదని ప్రజల్లో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో మీతో పాటు ముందుండి పనిచేస్తామని, గ్రామ అభివృద్ధిలో మా ప్రెస్ క్లబ్ కార్యవర్గం మీతో పాటు పనిచేస్తున్నదని అధ్యక్షులు తిరుమల్ అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం, గౌరవ అధ్యక్షులు లింగాల లింగయ్య, ఏనుగుల కృష్ణ, ఉపాధ్యక్షులు రాజూరి విష్ణు కుమార్,ప్రధాన కార్యదర్శి మ్యకల కొమురయ్య, యాకోబ్, మధు, బొట్లవారు శ్రీనివాస్, రాజూరి సద్గుణ చారి,రాజూరి రఘురామ్, కార్తీక్ నిశాంత్, అలాగే వార్డు సభ్యులు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# సమ్మక్కసారలమ్మ స్ఫూర్తితో రాణించాలి



**చందుర్తి, జనవరి 28,మన వార్త.**చందుర్తి మండలం ఆశీరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని విద్యార్థులచే వారి చరిత్రను, పోరాటం గురించి చెప్పించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు సమ్మక్క సారలమ్మ వేషధారణలో మేడారంలో జరుగుతున్న ఆదివాసి గిరిజన జాతర చరిత్రను, ఆదివాసుల సంస్కృతిని అభినయంతో వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్ రజిత మాట్లాడుతూ, మేడారంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఆసియాలోని అతిపెద్ద జాతర. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ జాతరలో సమ్మక్క సారలమ్మ ల వీరమరణానికి చిహ్నంగా జరుగుతుంది. వీరిద్దరూ గొప్ప త్యాగం, వీరత్వం, ఆత్మగౌరవానికి చిహ్నంగా చెప్పుకోబడుతుంది. కాబట్టి విద్యార్థులంతా సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో ధైర్య సాహసంతో జీవితంలో గొప్పగా రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపతి రమేష్,అర్చిత, తిరులమ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన భవన్ లో జరిగిన సి ఎస్ ఆర్ సమ్మిట్ కార్యక్రమం





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 28 (మనవార్త ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వివిధ విధాలుగా వివిధ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధితో పాటు, అభివృద్ధి పనులకు మేము సైతం అంటూ, ముందు వరుసలో ఉ ంటామంటూ సి ఎస్ ఆర్ అధిపతులు, 27 కంపెనీలు భద్రాచలంలో గిరిజన భవన్ లో జరిగిన సి ఎస్ ఆర్ సమ్మిట్ స్టాళ్లను సందర్శించాయి ఈ కార్యక్రమానికి భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారిరాహుల్ ,అదనపుకలెక్టర్ పాల్గొన్నారు విద్యాశాఖ ,ఆరోగ్యశాఖ, వ్యవసాయ శాఖ , తదితర శాఖల స్టాళ్లను కంపెనీ అధిపతులు జిల్లా కలెక్టర్ తో పరిశీలించారు ముందుగా కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల ఆచార్యులు ఏర్పాటుచేసిన దీప జ్యోతి కార్యక్రమం అనంతరం కలెక్టర్ ,ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ అన్ని స్టాళ్లను పరిశీలించారు శ్రీ సరస్వతీ విద్యాపీఠం విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవరావు శ్రీ సరస్వతీ శిశు మందిరాల ,శ్రీ రామకృష్ణ విద్యాలయాల వివేకనంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ కు ప్రాతినిధ్య వహించారు ఈ సందర్భంగా విభాగ్ అధ్యక్షులు దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ సర్వప్రాణి సేవ మాధవసేవనే అని కంపెనీల అధిపతులైన సంస్కర్తలకు తెలిపారు కంపెనీల అధిపతులు మాట్లాడుతూ అవసరమైన వారికి సహాయం చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు అవసరమైన చోట సహాయం చేయడానికి దీక్ష తీసుకున్న సిఎస్ఆర్ అధిపతులను వాసుదేవ రావు అభినందించారు జిల్లా కలెక్టర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆచార్యులను భద్రాచలంలో గోదావరి వద్ద ప్రతి వారం జరిగే దీపోత్సవ కార్యక్రమానికి పాఠశాల పిల్లలతో హాజరు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఖమ్మం విభాగ్ లోని కొత్తగూడెం పాల్వంచ , భద్రాచలం,ములకలపల్లి,బూర్గంపాడు ఖమ్మం పాఠశాలల ప్రధానాచార్యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా శాంతియుతంగా నిర్వహించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 28( మనవార్త ప్రతినిధి)**కొత్తగూడెంజిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించడంలో జోనల్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లోని ఐడిఓసి మీటింగ్ హాల్‌లో బుధవారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు (ఫస్ట్ ), స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు (ఎస్ ఎస్ టీ ), జోనల్ అధికారులు మరియు అకౌంటింగ్ టీమ్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి జోన్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లపై జోనల్ అధికారులు నేరుగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల స్థితిగతులు, ఎన్నికల సిబ్బంది నియామకం, ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని, ఎలాంటి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టి శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత జోనల్ అధికారులదేనని స్పష్టం చేశారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఫిర్యాదులు అందిన వెంటనే తక్షణ స్పందన అందించాలని సూచించారు. స్పష్టమైన ఆధారాలు (ఎవిడెన్స్) సేకరించిన అనంతరమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఏఐ ఆధారిత నకిలీ వీడియోలు విస్తృతంగా ప్రచారంలో ఉన్నందున అధికారులు అత్యంత అప్రమత్తతతో ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఉల్లంఘనలకు సంబంధించి ఏ అంశానికి ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేయాలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ, మద్యం స్వాధీనం (లిక్కర్ సీజ్‌యూర్) జరిగిన సందర్భాల్లో తప్పనిసరిగా వాటిని ఎక్సైజ్ శాఖకు అప్పగించాల్సి ఉంటుందని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత ప్రదేశానికి చేరుకుని స్పాట్ వెరిఫికేషన్ నిర్వహించి, మొత్తం ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేయాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో ఎఫ్ ఎస్ టీ బృందాలు ఎస్ ఎస్ టీ బృందాలకు మార్గదర్శకత్వం అందించవచ్చని పేర్కొన్నారు. ఫిర్యాదు లేదా ఎఫ్ఐఆర్‌ను 24 గంటల్లోపు సంబంధిత న్యాయస్థానంలో సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మహిళల హ్యాండ్‌బ్యాగ్‌ల తనిఖీని మహిళా అధికారులు మాత్రమే నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు అకౌంటింగ్ టీమ్ సభ్యులు తమ తమ విధులు, బాధ్యతలు అనుసరించాల్సిన విధివిధానాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు అడిగిన సందేహాలకు మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయికృష్ణ స్పష్టమైన వివరణ ఇచ్చి నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధీర్, రాజశేఖర్, ఎంపీడీవోలు శ్రీనివాస్, సునీల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# హెల్ప్ లైన్ సెంటర్, కంట్రోల్ రూమ్, మీడియా సెల్ ఏర్పాటు



**–కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 233 1495....**

**–ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్....**

**–జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభం....**


**రాజన్న సిరిసిల్ల, జనవరి – 28 (మన వార్త)**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్, మీడియా సెల్ ను ఏర్పాటు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్ ను జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, మీడియా సెల్ ను అదనపు కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా.. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పెయిడ్ న్యూస్, ఫేక్ న్యూస్ ప్రసారమైన, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తికి, సమాచారం కోసం సంప్రదించిన వెంటనే స్పందించాలని సూచించారు. ఎన్నికల ఫిర్యాదుల ఉంటే ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 1800 233 1495 అందుబాటులో ఉంటుందని, ఫోన్ చేసి చెప్పవచ్చని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారులు గీత, శ్రీనివాసాచారి, నవీన్, భారతి తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజు నాలుగు నామినేషన్లు దాఖలు



**జహీరాబాద్, జనవరి 28 (మన వార్త):** జహీరాబాద్ మున్సిపల్ వార్డు సభ్యుల పోటీకి బుధవారం నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు జహీరాబాద్ పురపాలక సంఘం కమిషనర్ జైత్ రాం ప్రకటనలో తెలిపారు. వార్డు నంబర్ 22 నుండి బిజెపి పార్టీ నాయకుడు ఒకరు కౌన్సిలర్ పోటీకి దరఖాస్తు చేయగా, వార్డు నంబర్ 12 నుండి ఒకరు, వార్డు నంబర్ 37 నుండి ఒకరు చొప్పున బిఆర్ఎస్ పార్టీ నుండి నామినేషన్ వేశారు. అదే విధంగా వార్డు నంబర్ 16 నుండి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బరూర్ దత్తు భార్య బరూర్ రాణెమ్మ కౌన్సిలర్ పోటీకి నామినేషన్ దాఖలు చేశారు. కౌన్సిలర్ పోటీకి నామినేషన్ల ప్రారంభం కావడంతో, తహశీల్దారు దశరథ్ ఏర్పాట్లను పరిశీలించగా, మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, సీఐ శివలింగం ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐ వినయ్ కుమార్, రూరల్ ఎస్ఐ కాశీనాథ్ లు పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రామాయంపేట మున్సిపాలిటీలో మొదటి రోజు ఏడు నామినేషన్లు....



**రామాయంపేట జనవరి 28 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేటలో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో బుధవారం నాడు ఆశావాహులు తమ నామినేషన్లను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల కౌంటర్ వద్ద నామినేషన్లు దాఖలు చేసుకొనుటకు రిటర్నింగ్ అధికారులు అభ్యర్థులకు అవకాశం కల్పించారు. దీనికిగాను ఎంపీడీవో కార్యాలయంలో నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేశారు. నామినేషన్ కౌంటర్లను రామాయంపేట తహసిల్దార్ నోడల్ ఆఫీసర్ రజినీ కుమారి బుధవారం నాడు సందర్శించారు. నేడు మొదటి రోజు నామినేషన్ లో భాగంగా కాంగ్రెస్ నుండి అయిదుగురు, బీఆర్ఎస్ నుండి ఒకరు, ఇండిపెండెంట్ ఒకరు, నామినేషన్ వేశారు మొత్తం ఏడుగురు అభ్యర్థులు నామినేషన్ తమ నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు, మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారి సాయిబాబా పర్యవేక్షణలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది ఈ సందర్భంగా తహశీల్దార్ రజనీకుమారి మాట్లాడుతూ నామినేషన్ కౌంటర్ల వద్ద బి ఎన్ ఎస్ 166 సెక్షన్ అమల్లో ఉంటుందని ఆమె తెలియజేశారు, ప్రజలు గుంపులు గుంపులుగా రాకూడదని నామినేషన్ వేసే వారితో ప్రపోజల్ వ్యక్తి నామినేషన్ కేంద్రాల వద్ద తమ నామినేషన్ పత్రాలను తీసుకురావాలని తెలిపారు,

# తొలి రోజు నామినేషన్లు మూడు కొత్తగూడెం కార్పొరేషన్ హోరా హోరి మేయర్ పదవి పై పలు పార్టీల కన్ను




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 28( మనవార్త ప్రతినిధి)**కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కార్పొరేషన్ కి సంబంధించి మొదటి రోజు నామినేషన్లు 3 దాఖలు అయ్యాయి కొత్తగూడెం 2 పాల్వంచ1 దాఖలు కాగా బి ఆర్ ఎస్ 2 స్వాతంత్ర అభ్యర్థిగా ఒకటి నామినేషన్లు దాఖలు అయ్యాయని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత తెలిపారు. ఇంకా రెండు రోజులపాటు నామినేషన్లు దాఖలు చేస్తారు. సి పి ఐ బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ బిఎస్ పి ఇండిపెండెంట్ లు సిద్ధంగా ఉన్నారు. 60 వార్డులు కలిగిన కలిగిన మున్సిపల్ కార్పొరేషన్ లో పాల్వంచ కొత్తగూడెం సుజాతనగర్ కలిసి అతిపెద్ద కార్పొరేషన్ గా మొట్టమొదటిసారిగా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. దీనితో హోరాహోరీగా ఎన్నికలు జరగబోతున్నాయి. మేయర్ స్థానానికి పలువురు పోటీ పడుతున్నారు. మొట్టమొదటిసారిగా కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటుకునేందుకు అభ్యర్థులు వ్యూహాలు పన్నుతున్నారు. దీనితో ఎన్నికలు రసవత్తరంగా కొనసాగే అవకాశాలున్నాయి. మొట్టమొదటి మేయర్ స్థానానికై పలు పార్టీలు గురిపెట్టినాయి.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**–చందుర్తి సర్పంచ్ పులి సత్యం గౌడ్....**

**–తిరుమల ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు అందజేత....**

**చందుర్తి, జనవరి 28, మన వార్త.** చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, తిరుమల ఫర్టిలైజర్ అధినేత లింగల మల్లయ్య ఆధ్వర్యంలో చందుర్తి క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చందుర్తి సర్పంచ్ పులి సత్యం గౌడ్, స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ అజీమ్, హాజరై వారి చేతుల మీదుగా క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, యువకులు గ్రామీణ క్రీడల పై ఆసక్తి చూపుతూ, అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. తిరుమల ఫర్టిలైజర్స్ వారు గత కొన్ని ఏళ్లుగా గ్రామంలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అనేక సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహాయం చేయడాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చందుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగాల తిరుమల్, క్రీడాకారులు సాగర్, రాకేష్, మోసిన్, సుబ్బు, యాకూబ్, సిరి, బబ్లు, రాహుల్ తో పాటు క్రికెట్ ప్లేయర్స్ పాల్గొన్నారు




# నిజాయితీగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలి



**రాజన్న సిరిసిల్ల, జనవరి – 28 (మన వార్త)** మున్సిపల్ ఎన్నికలలో అధికారులు విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల విధులపై జోనల్ ఆఫీసర్స్, ఎఫ్ ఎస్టీ, ఎస్ ఎస్టీ టీంలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలోహాజిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి బుధవారం శిక్షణ ఇచ్చారు సభలు, ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వినియో గించిన వాహనాలు, కుర్చీలు, భోజనం తదితర ప్రతి అంశాన్ని పరిశీలించి వివరాలు నమోదు, రికార్డ్ చేయాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ప్రచార వాహనాలకు మున్సిపల్ కమిషనర్లు, లౌడ్ స్పీకర్లకు పోలీస్ ల నుంచి అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ర్యాలీలు, సభలు, సమావేశాలకు సమీప ఎస్ హెచ్ ఓ ల నుంచి ఎన్ఓసీ తీసుకున్న తర్వాత మున్సిపల్ కమిషనర్ అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి వార్డు సభ్యుడు రూ. లక్ష వరకు ఎన్నికల వ్యయం చేయవచ్చని వెల్లడించారు. జోనల్ ఆఫీసర్స్ తమ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మూడు సార్లు తనిఖీ చేయాలని సూచించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ వినియోగంలో ఉన్నాయా చూడాలని ఆదేశించారు. దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల రోజున అధికారులు, సిబ్బందికి అన్ని వసతులు కల్పించాలని తెలిపారు. ఎన్నికలకు 48 గంటల ముందు ప్రచారం నిలిపివేయాలని తెలిపారు. స్థానికేతరులు ఇక్కడ ఉండకుండా చూడాలని సూచించారు. పోలింగ్ రోజున డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు, సిబ్బంది జోనల్ ఆఫీసర్స్ తో పాటు వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. ప్రతి రోజు అన్ని టీంలు నివేదికలను జిల్లా అధికారులు, పోలీస్ అధికారులకు పంపాలని సూచించారు. అనంతరం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని సూచించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పక్కాగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పూర్తి చేయాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, నోడల్ అధికారులు గీత, శ్రీనివాసాచారి, నవీన్, ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి నియామకం



**–రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వీఆర్ అతిథి గృహంలో అందుబాటులో ఉంటారు....**

**రాజన్న సిరిసిల్ల, జనవరి – 28 (మన వార్త)** తెలంగాణ రెరా సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో అందుబాటులో ఉంటారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏమైనా ఫిర్యాదులు చేయాలనుకునే వారు వారిని సంప్రదించాలని డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

## ఒకటవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కప్ప రజిత భాస్కర్



**గజ్వేల్ జనవరి 28 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఒకటవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా బుధవారం గజ్వేల్ ఐ ఓ సి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కప్ప రజిత భాస్కర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వార్డ్ అభివృద్ధి కోసం కౌన్సిలర్ గా పోటీ చేయడానికి మీ ముందుకు వస్తున్నాం అని ఒకటవ వార్డ్ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో దయ్యాల యాదగిరి, కప్ప శేఖర్, కప్ప మహిపాల్ తదితరులు పాల్గొన్నారు

# క్యాట్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



**మందమర్రి, జనవరి 28 (మన వార్త ప్రతినిధి):** పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు క్యాట్ లెవెల్ –2 మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ విభాగంలోని పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ మాట్లాడుతూ, మాథ్స్ , ఫిజిక్స్ , కెమిస్ట్రీ విభాగంలో 43 మంది విద్యార్థులు అర్హత సాధించి, 7 గురు విద్యార్థులు 1000 రూపాయల నగదు బహుమతితో పాటు మెడల్, మెరిట్ సర్టిఫికెట్ అర్హత సాధించారని, 25 మంది మెడల్, మెరిట్ సర్టిఫికెట్, 11 మంది మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారని తెలిపారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఎం రమేష్, డీన్ రవి ల చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కో ఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈ కార్యక్రమంలో క్యాట్ ఇంచార్జి శ్యామల, వీరేంద్ర కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు స్వయం ఉపాధి కోసం కృషి చేస్తాం: చేతన ఫౌండేషన్




**కల్వకుర్తి జనవరి 28 మన వార్తా ప్రతినిధి.** చైర్మన్ రవికుమార్ వెనే గల్ల, యుఎస్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి. తలకొండపల్లి మండల కేంద్రంలోని దేవకి గార్డెన్లో చేతన ఫౌండేషన్ & యు.ఎస్.ఫౌండేషన్.వారిఆధ్వర్యంలోఏర్పాటుచేసిన 40 కుట్టు మిషన్ల పంపిణీ, మరియు12 తోపుడు బండ్లు, 1 ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా విచ్చేసిన మీటింగ్లో స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిమాట్లాడుతూ చేతన ఫౌండేషన్ చైర్మన్ రవి కుమార్ మరియు యుఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి నిరుపేదలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్ల, తోపుడు బండ్లు & వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమం చేయడంచాలాఅభినందనీయం ఇలాంటి కార్యక్రమాలు చేసిన వారికినాఅభినందనలు భవిష్యత్తులో కూడా వీరు కల్వకుర్తి నియోజకవర్గంలో పాటు రాష్ట్రంలో వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు చేయాలని వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, మంచి కార్యక్రమాలు చేసే వారికి ఎప్పుడు అండగా ఉంటామని చెప్పారు. చేతన ఫౌండేషన్ చైర్మన్ వేణిగాళ్ల రవికుమార్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు ల్యాప్టాప్లు, అనాథాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు, నిరుపేదలకు కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు లాంటి కార్యక్రమాలు అ ఫౌండేషన్ ద్వారా చేస్తూ నిరుపేదలకు అండగా ఉంటున్నామనితెలియజేశారు, యూఎస్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బలోపేతంగా లక్ష్యంగా, పాఠశాలల్లో, కళాశాలలకు పెయింటింగ్, స్పోర్ట్స్ మెటీరియల్, సైన్స్ లాబ్ మెటీరియల్, వాటర్ ఫిల్టర్స్ మొదలగునవి అందిస్తూ ముందుకు సాగుతున్నామని, మరియు నిరుపేదలకు అండగా ఉండాలి అనే ఉద్దేశంతో చేతన ఫౌండేషన్ వారితో కలిసి కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు వికలాంగులకు ట్రై సైకిల్స్ మరియు వికలాంగుల కోసం మరి కొన్నికార్యక్రమాలు త్వరలోనేమొదలుపెడతామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పౌండేషన్ కార్యదర్శి, మాజీ సర్పంచ్ బండిరఘుపతి, సీతారామయ్య, సురేష్, యార్లగడ్డ వెంకటరమణ, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూర్ ప్రభాకర్ రెడ్డి, పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యట నరసింహ, పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, సభ్యులు శ్రీరామ్, రమేష్, యాదగిరి, మూడవత్ శివ, లక్స్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు మాజీప్రజాప్రతినిధులు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలఇండ్లనిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ భరోసా



**కల్వకుర్తి జనవరి 28 మన వార్త ప్రతినిధి** తలకొండపల్లిమండలకేంద్రంలోగ్రామపంచాయతీ బండగల జంగమ్మ వైఫ్ ఆఫ్ నరసింహ రాష్ట్ర నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా పూర్తి ఫినిషింగ్ కొరకుసిమెంట్ ఇవ్వడం జరిగింది. ఈ రోజు నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా సిమెంటు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేని పండ్లను తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుండి ఉప్పల వెంకటేష్ చేస్తున్నారని తన ఇంటి నిర్మాణం కోసం సిమెంటు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం సర్పంచ్ కటికల శేఖర్. ఉప సర్పంచ్ కోటీశ్వర్. మాజీ తాజా సర్పంచ్ లలిత. జ్యోతి యాదయ్య. నరసింహ. దీప్లా. తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి వెంకటేశ్వర స్వామి అష్టదశ బ్రహ్మోత్సవాలు..




**–31న తిరు కళ్యాణము...**

**–ఫిబ్రవరి 1న లక్ష మల్లె తులస్యర్చన....**

**జమ్మికుంట, జనవరి 28( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో కొలువైన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, మరో తిరుపతిగా పిలువబడే దేవాలయం అష్టాదశ బ్రహ్మోత్సవాలు గురువారం నుండి ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల కోసం ఆలయాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు..గురువారం ఉదయం ధ్వజరోహణం, సాయంత్రం ఉంజల్ సేవ సహిత తటాక దీపోత్సవం తో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 30 జనవరి శుక్రవారం ఉదయం మహా గరుడ యాగము, సాయంత్రం తులాభారం. 31న ఉదయం తిరు కళ్యాణ మహోత్సవం సాయంత్రం గరుడ వాహన సేవ జరిపిస్తారు. ఫిబ్రవరి 1 వ తేదీ ఆదివారం ఉదయం లక్ష మల్లె తులస్యర్చన, సాయంత్రం రథోత్సవము జరుగును. తేది 2న ఉదయం చక్రతీర్థం, సాయంత్రం ధ్వజారోహణము కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మెన్ ముక్క జితేందర్ గుప్తా తెలిపారు. ఉత్సవము జరిగే ప్రతిరోజు ఉదయం 8:30 గంటలకు గోపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**–జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, జనవరి 28 (మన వార్త ప్రతినిధి):** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల కార్యచరణ విడుదల అయినందున నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, సిఐ బన్సీలాల్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జనవరి 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తుల నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం. 08736–250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు



**పెబ్బేరు.జనవరి 28 ( మన వార్త ప్రతినిధి)**మున్సిపల్ ఎన్నికల వేళ ఎవరైనా సరే లా అండ్ ఆర్డన్ను అతిక్రమిస్తే చర్యలు కఠిణంగా ఉంటాయని పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. 27న మంగళవారం నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ఎవరైనా వ్యక్తులు రూ. 50 వేల కంటే ఎక్కువ మొత్తంలో తీసుకువెళ్తే తప్పనిసరిగా వాటికి సంబంధించిన ఆధారాలు కూడా తమ వద్ద ఉంచుకోవాల్సి ఉంటుంది. లేనిచో అట్టి డబ్బులను సీజ్ చేయడానికి వెనుకాడబోమని చెప్పారు. అంతేకాక పార్టీల మీద కానీ, పార్టీలకు చెందిన వ్యక్తుల పైన గాని, మరే ఇతర వక్తుల పైన గాని విమర్శలు చేస్తున్నట్టు వాట్సాప్ గ్రూప్ లలో ఏదైనా మెస్సెజ్ లు పోస్ట్ చేసినా లేదా ఫార్వర్డ్ చేసినా అట్టి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, అంతేకాక అట్టి వాట్సప్ గ్రూపులకు సంబంధించిన అడ్మిన్ ఎవరైతే ఉంటారో వారిపై కూడా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# స్వేచ్ఛగా ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు



**వేములవాడ, జనవరి - 28 (మన వార్త)**స్వేచ్ఛగా.. ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేశామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో ఓటర్ జాబితా, రిజర్వేషన్ జాబితా, నో డ్యూ సర్టిఫికెట్, ఇతర ఏర్పాట్లను పరిశీలించి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో తగిన సంఖ్యలో సిబ్బంది అందుబాటులో ఉండాలని, క్యూలైన్ నిర్వహణ, తదితర అంశాలపై దృష్టి సారించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ప్రతి నామినేషన్ కేంద్రంలో గడియారం ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు, ప్రజలకు త్రాగునీరు, తదితర సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరగకుండా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశించారు. నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఈ నెల 28వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి 05.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల వరకు రెండు వాహనాలకు అనుమతి ఉంటుందని తెలిపారు. వేములవాడలో 28 వార్డులకు సంబంధించి.. 10 మంది ఆర్ఓలు, 10 మంది ఏఆర్ఓలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా నియమించామని తెలిపారు. ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ టీం లను నియమించామని విచారించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నూతన బ్యాంకు ఖాతా, అఫిడవిట్, బలపరిచే వారి వివరాలు, మిగతా పత్రాలు సమర్పించాలని సూచించారు. ప్రతి మున్సిపల్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. వారి వద్ద పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. జిల్లా యంత్రాగం, మున్సిపల్, పోలీసుల ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి..

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**

**-నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్....**

**జమ్మికుంట, జనవరి 28( మన వార్త ప్రతినిధి):** ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, వెంటవెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, తహసిల్దార్ వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సిపి తనిఖీ..



**-ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరగాలి...**

**జమ్మికుంట, జనవరి 28( మన వార్త ప్రతినిధి):**హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో త్వరలో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు మరియు కౌంటింగ్ కేంద్రాలను ఆయన వ్యక్తిగతంగా పరిశీలించారు. హుజురాబాద్, జమ్మికుంట పురపాలక సంఘ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి, అక్కడ కల్పించిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జమ్మికుంట డిగ్రీ మరియు పీజీ కళాశాలల్లో ఏర్పాటు చేయబోయే కౌంటింగ్ కేంద్రాలను, బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లను సిపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద నిరంతరం నిఘా ఉంచాలని, బందోబస్తు విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సూచించారు. సిపితో పాటు హుజూరాబాద్ డివిజన్ ఏసీపీ మాధవి, జమ్మికుంట సిఐ రామకృష్ణ, హుజురాబాద్ సీఐ కరుణాకర్, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజేపీ లో చేరిన బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు..



**జమ్మికుంట, జనవరి 28( మన వార్త ప్రతినిధి):**టిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీ జె పి లో చేరారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణా రెడ్డి కమలం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో పలువురు బీ జె పి నాయకులు వున్నారు.

# మొదటిరోజు 11 నామినేషన్లు స్వీకరణ..

**జమ్మికుంట, జనవరి 28( మన వార్త ప్రతినిధి):** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు 11 నామినేషన్లు స్వీకరించినట్లు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. నామినేషన్ ప్రక్రియలో ప్రతి మూడు వార్డులకు ఒక కౌంటర్, 30 వార్డులకు గాను 10 కౌంటర్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులు నో డ్యూ తీసుకున్న తర్వాత దానికి తగిన పత్రాలు జతపరచి నామినేషన్ వేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. బుధవారం నామినేషన్ ముగిసే సమయానికి మొత్తం 11నామినేషన్లు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# 21 వ వార్డు అభ్యర్థిగా నీలా కుమార్ పోటీ..



**జమ్మికుంట, జనవరి 28( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ ఎలక్షన్లలో 21 వ వార్డు అభ్యర్థిగా మంచి వ్యక్తి సౌమ్యుడు సేవాభావం కలిగిన వ్యక్తి బిజెపి పార్టీ బలపరిచిన నీలా కుమార్ కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి మన వార్డు అభివృద్ధికి అందరూ తోడ్పడాల్సిందిగా కోరారు.

# ముదిరాజ్ ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం...



**ఇల్లంతకుంట,జనవరి 28 (మన వార్త ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం మండల ముదిరాజుల ఆత్మీయ ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం భారీగా పాల్గొన్న ముదిరాజులు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు చొక్కాల రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజులందరూ ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని దానికి నిదర్శనం ఇల్లంతకుంట మండలం ముదిరాజులేనని ఐక్యతతోనే ఏడు గ్రామాల సర్పంచ్ లు ఎన్నిక కావడం శుభ పరిణామం అని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఐక్యతతో ఉండి ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీలుగా గెలవాలని అన్నారు. అంతేకాకుండా ముదిరాజ్ కుటుంబాల పిల్లలను చక్కగా చదివించాలని చదువుతూనే ఆర్థికంగా రాజకీయంగా ఎదుగవచ్చని అన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద జనాభా గల ముదిరాజ్ కులం ఆశించడం కాదు శాసించే స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచులు పండుగ సునీత, గౌరవేణి శ్రీవాణి, కుడుముల రేణుక, చింతమడక కళ్యాణ్, చొప్పరి భూమయ్య, గౌడుగు విట్టల్, గూడెల్లి స్వప్న. జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు చొప్పరి రామచంద్రం, ప్రధాన కార్యదర్శి సరుగు నరేష్, మండల అధ్యక్షుడు ఎలవేణి రమేష్, గౌరవ అధ్యక్షులు కంకటి ప్రభాకర్, కనుకయ్య, బీసీ మహా సభ అధ్యక్షులు బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి కొమ్ముల నరసింహం, పల్లె రాజశేఖర్, పరశు రాములు నాగరాజు, ఎంద్ర చందన్ ముదిరాజ్ వార్డు సభ్యులు, ముదిరాజ్ కుల బాంధవులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిక...



**జమ్మికుంట, జనవరి 28( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణానికి చెందిన పాత ప్రసాద్ బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య, సాయిని రవి, మారపల్లి భిక్షపతి, పిట్టల రమేష్, ముద్దమల్ల రవి, మార్కెట్ డైరెక్టర్ సూర్య, పొనగంటి రవీందర్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం...



– రాష్ట్ర నాయకులు రజిని కుమార్ యాదవ్...

– టీఆర్పీ పార్టీలోకి జర్నలిస్ట్ తొగరి కరుణాకర్...

**వేములవాడ,జనవరి 28( మన వార్త ప్రతినిధి):**

బిసిల హక్కుల సాధనకై ఏర్పడ్డ తెలంగాణ రాజ్యాధికార పార్టీ మున్సిపల్ ఎలక్షన్ గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి వేములవాడకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ తొగరి కరుణాకర్ ను ఆ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి రజిని కుమార్ యాదవ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర మల్లేశం గౌడ్ పార్టీలోకి సాధారంగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రజినికుమార్ యాదవ్ మాట్లాడుతూ బిసిల హక్కుల కోసం ఏర్పడ్డ ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని తెలిపారు. సిరిసిల్ల 39 వార్డుల్లో, వేములవాడ 28 వార్డుల్లో పార్టీ తరుపున అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో మున్సిపల్ ఎలక్షన్ లలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరుపున పోటీ చేయాలనీ అనుకున్నవారు జిల్లా పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. అలాగే వేములవాడ పట్టణంలోని అన్ని వార్డులలో అభ్యర్థులు పోటీ చేసేవారికి పార్టీ బి ఫార్మ్ ఇస్తామని, వేములవాడ పట్టణంలో కరుణాకర్ ను సంప్రదించాలని పేర్కొన్నారు. వేములవాడ పట్టణం తరుపున నియామకం అయిన తొగరి కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరుపున వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులు గట్టి పోటీ ఇవ్వాలని, ఎవరైనా పార్టీ తరుపున పోటీ చేయాలనీ అనుకుంటే జిల్లా పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అఖిల్ పాషా, సిరిసిల్ల నాయకులు మల్లేష్, వేములవాడ నాయకులు కోరేపు అనిల్, లాల శేఖర్, దుర్గ ప్రసాద్, శేఖర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మొలతాడు కట్టుకోవడం వెనుక ఆరోగ్య రహస్యాలు?




**డెస్క్**పారంపర్య ఆచారం ఆరోగ్యంతో అనుబంధం.. భారతీయ సంప్రదాయాల్లో మహిళలు మొలతాడు కట్టుకోవడం అనేది కేవలం అలంకారమే కాకుండా ఆరోగ్య పరిరక్షణతో కూడిన ఆచారంగా భావించబడుతోంది. పురాతన కాలం నుంచి కొనసాగుతున్న ఈ పద్ధతి శరీర సమతుల్యతను కాపాడటంలో సహాయపడుతుందని పెద్దలు నమ్ముతారు. ఆధునిక జీవనశైలిలో మళ్లీ ఈ ఆచారంపై ఆసక్తి పెరుగుతోంది. నడుము భాగంపై ప్రభావం మెలతాడు నడుము చుట్టూ బిగువుగా ఉండటం వల్ల ఆ ప్రాంతంలోని కండరాలు చురుకుగా ఉండేందుకు దోహదపడుతుందని అభిప్రాయం. దీని కారణంగా నడుము వద్ద కొవ్వు అధికంగా చేరకుండా నియంత్రణలో ఉండే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ముఖ్యంగా ఎక్కువసేపు కూర్చునే జీవనశైలిలో ఇది శరీర అవగాహనను పెంచుతుందని విశ్లేషకులు అంటున్నారు. శరీర భంగిమ, జీర్ణక్రియపై ప్రభావం నడుము వద్ద మెలతాడు ఉండటం వల్ల శరీర భంగిమ సరిగా ఉండేలా జాగ్రత్త పెరుగుతుందని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వంగి కూర్చోవడం, వంగి నడవడం వంటి అలవాట్లు తగ్గి, నడుము నేరుగా ఉండేందుకు సహకారం అందుతుందని చెబుతున్నారు. అలాగే జీర్ణక్రియకు సంబంధించిన అవయవాలపై ఒత్తిడి సమతుల్యంగా ఉండేందుకు ఉపయోగపడుతుందన్న నమ్మకం ఉంది. – ఆచారం నుంచి అవగాహన వరకుమెలతాడు కట్టుకోవడం ఒక్కటే ఆరోగ్యానికి పరిష్కారం కాదని, సమతుల్య ఆహారం, వ్యాయామం, క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. అయినప్పటికీ, సంప్రదాయ ఆచారాల్లో దాగి ఉన్న ఆరోగ్య అవగాహనను గుర్తించి, శాస్త్రీయ దృష్టితో పరిశీలించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. సంప్రదాయం–ఆరోగ్యం మధ్య ఉన్న ఈ అనుబంధంపై మరింత పరిశోధన జరగాల్సిన అవసరం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.


# భక్తులతో జన సంద్రంగా మారిన మేడారం...



- జంపన్న వాగు లో భక్తుల పుణ్య స్నానాలు...
- మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు...

**ములుగు, జనవరి 28(మనవార్త)** భక్తుల అన్ని దారులు మేడారం సమ్మక్క–సారక్క జాతర వైపు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర శ్రీ మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగు లో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. అనంతరం తల్లుల దర్శనానికి ముందుకు సాగి మొక్కులు చెల్లించుకుని సల్లంగా చూడు తల్లి అని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున జరిగే మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించడం అనవాయితీగా వస్తుంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు జంపన్న వాగులో ఇసుకతో వన దేవతల ప్రతిమలు ఏర్పాటు చేసి కొబ్బరి కాయ పసుపు కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. శివ సత్తుల పునకాలతో జంపన్న వాగులో "పదివేల దండలే తల్లి అబ్బిస్సా అంటూ సమ్మక్క తల్లికి పబ్బతి పడుతూ పుణ్య స్నానాల ఆచరించి వన దేవతలకు ఓడి బియ్యం బంగారం సమర్పించి తమ మొక్కలను చెల్లించి తమ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఇంటి ఇలవేల్పుగా ఆరాధిస్తున్నారు. ఇలాంటి సందర్భంలో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.





# బెల్లం కలిపి తింటే వచ్చే ప్రయోజనాలు



**డెస్క్,** గ్రామీణ జీవనశైలిలో బెల్లం కీలకమైన ఆహార పదార్థంగా కొనసాగుతోంది. శుద్ధి చేయని సహజ తీపిగా ఉండే బెల్లంలో ఇనుము, ఖనిజాలు, శక్తినిచ్చే గుణాలు సమృద్ధిగా ఉంటాయి. అందుకే వివిధ పదార్థాలతో బెల్లాన్ని కలిపి తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని ఆయుర్వేదం, సంప్రదాయ వైద్యం చెబుతున్నాయి. – వేరుసెనగలు, పసుపు, నువ్వులతో బెల్లం బెల్లంతో వేరుసెనగలు కలిపి తింటే శక్తి పెరిగి శరీరానికి అవసరమైన ప్రోటీన్లు అందుతాయని నిపుణులు అంటున్నారు. అలాగే బెల్లం□పసుపు కలయిక శరీరంలో వాపులు తగ్గించడంలో, రోగనిరోధక శక్తి పెంచడంలో దోహదపడుతుందని చెబుతున్నారు. నువ్వులతో బెల్లం తీసుకుంటే ఎముకలు బలపడతాయని, కీళ్ల నొప్పులు తగ్గుతాయని సంప్రదాయ నమ్మకం. – మెంతులు, ధనియాలతో కలయిక ప్రయోజనాలు బెల్లం□మెంతుల కలయిక జీర్ణక్రియను మెరుగుపరచి మలబద్ధకం సమస్యను తగ్గించడంలో ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అదే విధంగా బెల్లం□ధనియాలు కలిపి తీసుకుంటే శరీరంలోని వేడి తగ్గి, జలుబు, దగ్గు వంటి సమస్యలకు ఉపశమనం లభిస్తుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. – నెయ్యితో బెల్లం □ పరిమితిలో మేలు బెల్లం□నెయ్యి కలిపి తీసుకుంటే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుందని, బలహీనత తగ్గుతుందని అంటారు. అయితే ఇవన్నీ పరిమితిలో తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. సంప్రదాయ ఆహార అలవాట్లలో దాగి ఉన్న ఆరోగ్య రహస్యాలను శాస్త్రీయ దృష్టితో అర్థం చేసుకుని, సమతుల్య జీవనశైలితో పాటిస్తేనే నిజమైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణుల సూచన.


# ఆరోగ్యానికి వరం టమాటో



**డెస్క్,** తెలుగు రాష్ట్రాల వంటకాలలో టమాటో లేకుండా భోజనం ఊహించలేనంతగా ఇది మన ఆహార సంస్కృతిలో భాగమైపోయింది. పప్పులు, కూరలు, సాంబార్, రసం, చట్నీలు ఇలా ఎన్నో వంటకాల్లో టమాటో ప్రధాన పాత్ర పోషిస్తుంది. కేవలం రుచిని పెంచడమే కాకుండా, వంటకానికి ఆకర్షణీయమైన రంగు, సరైన పులుపు అందించడంలో కూడా టమాటో కీలకంగా ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఇంట్లో టమాటో నిత్యావసర కూరగాయగా వినియోగంలో ఉంది. అందుబాటులో ఉండటం, తక్కువ ఖర్చుతో లభించడం కూడా దీనికి ప్రజాదరణ పెరగడానికి కారణంగా మారింది. – పోషక విలువలు, ఆరోగ్య ప్రయోజనాలుటమాటోలో విటమిన్□సీ, విటమిన్□ఏ, విటమిన్□కే, పొటాషియం వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా టమాటోలో ఉండే లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంట్ గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో, రక్తనాళాలను బలపరిచడంలో సహాయపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. చర్మ ఆరోగ్యానికి కూడా టమాటో ఎంతో మేలు చేస్తుందని, చర్మాన్ని ప్రకాశవంతంగా ఉంచడంలో ఇది ఉపయోగపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాదు, కంటి చూపును మెరుగుపరచడంలో కూడా టమాటోలోని విటమిన్□ఏ దోహదపడుతుందని చెబుతున్నారు. – జీర్ణక్రియ నుంచి బరువు నియంత్రణ వరకు టమాటోలో ఫైబర్ శాతం ఉండటంతో జీర్ణక్రియ సక్రమంగా సాగేందుకు ఇది తోడ్పడుతుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలు తగ్గడంలో టమాటో సహాయపడుతుందని ఆయుర్వేద వైద్యులు సూచిస్తున్నారు. తక్కువ క్యాలరీలు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి టమాటో అనుకూలమైన ఆహారంగా మారింది. ఎక్కువగా నూనె లేకుండా టమాటో ఆధారిత వంటకాలు తీసుకుంటే శరీరానికి అవసరమైన పోషకాలు అందుతూనే, అదనపు బరువు పెరగకుండా నియంత్రించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. అలాగే శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో కూడా టమాటో ఉపయోగపడుతుందని చెబుతున్నారు. – పరిమితి పాటిస్తేనే పూర్తి మేలు ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ టమాటోను అతిగా వినియోగించడం మంచిది కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అధికంగా టమాటో తింటే ఆమ్లత్వం, గ్యాస్ట్రిక్ సమస్యలు, కడుపులో మంట వంటి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని చెబుతున్నారు. ముఖ్యంగా ఖాళీ కడుపుతో ఎక్కువగా టమాటో తీసుకోవడం కొందరికి సమస్యగా మారవచ్చని సూచిస్తున్నారు. అందువల్ల సమతుల్య ఆహారంలో భాగంగా, ఇతర కూరగాయలతో కలిపి టమాటోను పరిమితంగా వినియోగిస్తేనే దీని వల్ల వచ్చే ఆరోగ్య ప్రయోజనాలను పూర్తిగా పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.


### సుహాస్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ నవ్వులు పూయిస్తున్న

# 'హే భగవాన్' టీజర్..!




**హైదరాబాద్** కలర్ ఫోటో, రైటర్ పద్మభూషణ్ వంటి సినిమాలతో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సుహాస్ మరోసారి నవ్వుల వర్షం కురిపించేందుకు సిద్ధమయ్యాడు. ఆయన నటించిన కొత్త సినిమా హే భగవాన్ నుంచి తాజాగా విడుదలైన టీజర్ ప్రేక్షకులను తెగ ఆకట్టుకుంటోంది. తండ్రీకొడుకుల మధ్య సాగే సరదా సంభాషణలు, సహజమైన హాస్యం, వినూత్నమైన కథాంశంతో ఈ సినిమా పూర్తిస్థాయి వినోదాన్ని అందించబోతుందనే సంకేతాలు టీజర్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి.గోపి అచ్చర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి కథను షణ్ముఖ ప్రశాంత్ అందించగా, సంగీతాన్ని వివేక్ సాగర్ సమకూర్చాడు. వెన్నెల కిషోర్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ కీలక పాత్రల్లో నటించారు. షూటింగ్ పూర్తికాగా ప్రస్తుతం చిత్రానికి సంబంధించిన చివరి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. త్రిశూల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి నరేంద్ర రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తండ్రీకొడుకుల అనుబంధాన్ని హాస్యంతో మేళవించి చూపించడమే ఈ చిత్ర ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.ఒక రహస్యమైన కుటుంబ వ్యాపారం చుట్టూ తిరిగే కథలో ఆ వ్యాపారం గురించి ఎవరికీ చెప్పకూడదనే నిబంధన తండ్రీకొడుకుల జీవితాన్ని ఎలా మలుపులు తిప్పుతుందో హిలేరియస్‌గా చూపించారు. సీనియర్ నటుడు నరేష్ మరియు సుహాస్ మధ్య సాగే సన్నివేశాలు ప్రేక్షకులకు అదనపు వినోదాన్ని అందించనున్నాయి. టీజర్ విడుదలైన వెంటనే సామాజిక మాధ్యమాల్లో మంచి స్పందన వస్తుండగా, సుహాస్ మరో హిట్ కొట్టబోతున్నాడనే అంచనాలు పెరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. నవ్వులు, భావోద్వేగాలు కలిసి వచ్చే ఈ సినిమా ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తుందనే నమ్మకం వ్యక్తమవుతోంది.

## 'పెద్ది' రిలీజ్ డేట్‌పై సస్పెన్స్ రామ్ చరణ్ మాస్ మూవీ దసరాకే షిఫ్ట్ అవుతుందా..?





**హైదరాబాద్** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమా 'పెద్ది'పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రామ్ చరణ్ పూర్తిస్థాయి మాస్ అవతారంలో కనిపించనున్నాడనే వార్తలు అభిమానుల్లో భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, అప్డేట్స్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి.గతంలో ఈ సినిమాను 2026 మార్చి 27న వరల్డ్‌వైడ్ రిలీజ్ చేస్తామని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఆ డేట్‌ను అభిమానులు కూడా క్యాలెండర్‌లో టిక్ పెట్టుకున్నారు. కానీ తాజా పరిస్థితులను బట్టి ఆ తేదీకి సినిమా విడుదల కావడం కష్టమేనన్న టాక్ ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది. ప్రస్తుతం షూటింగ్ ఇంకా పూర్తికాలేదు. కీలకమైన షెడ్యూల్స్ మిగిలి ఉండటంతో పాటు, భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, కలర్ గ్రేడింగ్ వంటి అంశాల్లో ఎలాంటి రాజీ పడకుండా పర్ఫెక్ట్ అవుట్‌పుట్ ఇవ్వాలని మేకర్స్ భావిస్తున్నారట.ఇదిలా ఉండగా తెలంగాణలో టికెట్ రేట్లకు సంబంధించిన పరిస్థితులు కూడా రిలీజ్ టైమింగ్‌పై ప్రభావం చూపవచ్చని సమాచారం. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న సినిమాకు సరైన థియేట్రికల్ రెవెన్యూ రావాలంటే అనుకూలమైన మార్కెట్ పరిస్థితులు అవసరం కావడంతో, తొందరపాటు కాకుండా అన్ని అంశాలు సెట్ అయిన తర్వాతే రిలీజ్ చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో మరో ఆసక్తికర బజ్ నడుస్తోంది. తాజా ప్రచారం ప్రకారం 'పెద్ది' చిత్రాన్ని 2026 దసరా పండుగకు విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. వేసవి సీజన్ ఆప్షన్ ఉన్నప్పటికీ, దసరా సీజన్ మాస్ సినిమాలకు బాగా కలిసొచ్చే టైమ్ కావడంతో అదే బెస్ట్ అని భావిస్తున్నారని టాక్. పండుగ వాతావరణం, ఫ్యామిలీ ఆడియన్స్, మాస్ ప్రేక్షకుల సందడి అన్నీ కలిసి వస్తే బాక్సాఫీస్‌పై ప్రభావం మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.మొత్తానికి 'పెద్ది' రిలీజ్ డేట్‌పై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. అధికారికంగా మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. అభిమానులంతా ఇప్పుడు ఒక్కటే ఆసక్తితో ఎదురుచూస్తున్నారు .రామ్ చరణ్ మాస్ అవతారం ఎప్పుడు థియేటర్లలో సందడి చేయబోతుందన్నది.

## ఎక్కు వ మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేసే దిశగా క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం..!




**ముంబై** విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి అంతర్జాతీయ స్థాయి స్టార్ ఆటగాళ్లు తిరిగి దేశవాళీ క్రికెట్‌లో పాల్గొనడంతో మ్యాచ్‌లకు అనూహ్యమైన ఆదరణ లభిస్తోంది. గతంలో దేశవాళీ టోర్నీలకు పరిమిత ప్రేక్షకాదరణ మాత్రమే ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అనుభవజ్ఞులైన ఈ సీనియర్ ఆటగాళ్లు రంజీ ట్రోఫీతో పాటు ఇతర దేశవాళీ పోటీల్లో ఆడటంతో స్టేడియంలకు అభిమానులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. తమ అభిమాన స్టార్‌లను దగ్గరగా చూడాలనే ఉత్సాహం యువతతో పాటు కుటుంబ ప్రేక్షకుల్లోనూ స్పష్టంగా కనిపిస్తోంది.అయితే ఈ మ్యాచ్‌లలో చాలా వాటికి ప్రత్యక్ష ప్రసారం లేకపోవడం అభిమానులను నిరాశకు గురి చేస్తోంది. ఈ నేపథ్యంలో క్రికెట్ నియంత్రణ మండలి కార్యదర్శి దేవజిత్ సైకియా స్పందిస్తూ ప్రస్తుతం దాదాపు 100 దేశవాళీ మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని తెలిపారు. అభిమానుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని త్వరలోనే ఈ సంఖ్యను మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. స్టార్ ఆటగాళ్ల రాకతో దేశవాళీ క్రికెట్‌కు వచ్చిన క్రేజ్‌ను ఉపయోగించుకుని ఎక్కువ మ్యాచ్‌లను ప్రేక్షకులకు ప్రత్యక్షంగా అందుబాటులోకి తీసుకురావాలన్నదే మండలి లక్ష్యమని ఆయన తెలిపారు.ఈ నిర్ణయంతో గ్రామీణ ప్రాంతాల వరకు క్రికెట్ ఆదరణ మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. యువ ఆటగాళ్ల ప్రతిభను ప్రత్యక్షంగా చూడగలిగే అవకాశం పెరగడం ద్వారా దేశానికి భవిష్యత్‌లో మరిన్ని ప్రతిభావంతులు సిద్ధమవుతారని విశ్లేషిస్తున్నారు.

## ఏకైక సాధన మ్యాచ్‌తో భారత్ సిద్ధం..




**నవీ ముంబై** 2026 టీ20 ప్రపంచకప్‌కు ముందు భారత జట్టు సన్నాహకాలను ప్రారంభించనుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో భారత్ ఒకే ఒక్క సాధన మ్యాచ్ మాత్రమే ఆడనుంది. ఫిబ్రవరి 4న నవీ ముంబైలోని డీవై పాటిల్ మైదానంలో దక్షిణాఫ్రికాతో భారత్ తలపడనుంది. 2024 ప్రపంచకప్ ఫైనల్‌లో ఇదే రెండు జట్లు పోటీపడగా భారత్ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు సాధన మ్యాచ్ రూపంలో మళ్లీ అదే పోరు జరగనుండటం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.భారత్ మాదిరిగానే పాకిస్థాన్ కూడా ఒకే ఒక్క సాధన మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 4న కొలంబోలో ఐర్లాండ్‌తో పాక్ జట్టు తలపడుతుంది. మరోవైపు ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లు సాధన మ్యాచ్‌లు ఆడడం లేదు. అయితే ఈ రెండు జట్లు టోర్నీకి ముందు శ్రీలంక, పాకిస్థాన్‌లతో ద్వైపాక్షిక సిరీస్‌ల్లో పాల్గొననున్నాయి. బంగ్లాదేశ్ స్థానంలో అర్హత సాధించిన స్కాట్లాండ్ రెండు సాధన మ్యాచ్‌లలో ఆఫ్ఘనిస్థాన్, నమీబియాలతో ఆడనుంది.ఈ సాధన మ్యాచ్‌ల షెడ్యూల్‌లో భారత్ ఏ జట్టు కూడా భాగమైంది. ఫిబ్రవరి 2న నవీ ముంబైలో అమెరికాతో, ఫిబ్రవరి 6న బెంగళూరులో నమీబియాతో భారత్ ఏ జట్టు తలపడనుంది. మొత్తం సాధన మ్యాచ్‌లు ఫిబ్రవరి 2 నుంచి 6 వరకు నవీ ముంబై, బెంగళూరు, చెన్నై, కొలంబో వేదికలుగా జరుగుతాయి. అసలు టోర్నీ ఫిబ్రవరి 7న పాకిస్థాన్, నెదర్లాండ్స్ మధ్య జరిగే మ్యాచ్‌తో ప్రారంభం కానుంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com